www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 8 ఏప్రిల్ 2024
5





ఆరోగ్యం.. మన చేతిలో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

నేటి ఆధునిక యుగంలో విద్య, వైద్యం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యా,వైద్యం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాక.... కార్పొరేట్ విద్య, కార్పొరేట్ వైద్యం సాధారణ జబ్బులు, ఎల్‌కెజి చదువులకు సైతం లక్షల్లో ఖర్చుచేయాల్సి వస్తోంది.

ఏటా ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. ఈ తరుణంలో పేదవాడికి ఉచితంగా అందించాల్సిన వైద్యం ఖర్చుతో కూడుకున్నవిగా మారి పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులు, ఉన్నత వర్గాలకు చెందిన ధనికులకు కార్పొరేట్ వైద్యం ఇలా రెండుగా విడిపోయాయి. నా ఆరోగ్యం.... నా హక్కు అంటూ మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలతో ప్రతి ఒక్కరికి అవసరమైన ఆరోగ్య సేవలు, విద్య, సమాచారం, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పౌష్టికాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని, పర్యావరణ పరిస్థితులు, వివక్ష నుంచి స్వేచ్ఛను పొందడం కోసం ప్రతి ఒక్కరికి ప్రాథమిక మానవ హక్కు విద్యా.. ఆరోగ్యం..

నిత్యం వ్యాయామం...

రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం వలన శారీరక శ్రమ పెరిగి ఆరోగ్యవంతంగా జీవించవచ్చు. అర్ధగంట నడక గుండె, హృదయనాళ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది. అలాగే రక్తప్రసరణను మెరుగుపరచడానికి మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ రోజులు కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలతో పాటు కనీసం 50 నిమిషాలు ఏరోబిక్ వ్యాయామం లక్ష్యంగా పెట్టుకోండి.

ఆరోగ్యకరమైన ఆహారం

పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీర్ఘాయువుకు తోడ్పడటానికి అవసరమైన పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్లను అందిస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు అధిక మొత్తంలో సోడియం, సంతృప్త కొవ్వుల తీసుకోవడం పరిమితం చేయాలి లేకుంటే అధిక బరువు పెరిగి దీర్ఘకాలిక జబ్బుల భారినపడాల్సిన పరిస్థితి వస్తుంది.



తగినంత నిద్ర..

శారీరక, మానసిక ఆరోగ్యానికి తగినంత నిద్ర అవసరం. శరీరం విశ్రాంతి తీసుకోవడానికి, మరమ్మతు చేయడానికి పునరుజ్జీవింపజేయడానికి ప్రతి రాత్రికి 7 నుంచి 9గంటల నిద్రను లక్ష్యంగా పెట్టుకోవాలి. విశ్రాంతి తీసుకునే నిద్రవేళ దినచర్యను సృష్టించండి, నిద్రపోయే ముందు కెఫీన్, ఎలక్ట్రానిక్ పరికరాలను నివారించాలి, సౌకర్యవంతమైన నిద్ర వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

ఒత్తిడి నిర్వహణ..

దీర్ఘకాలిక ఒత్తిడి ఆరోగ్యం దీర్ఘాయువుపై హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. మైండ్ ఫుల్‌నెస్ మెడిటేషన్, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా లేదా ప్రకృతిలో సమయం గడపడం వంటి ఒత్తిడిని తగ్గించే పద్ధతులను ప్రాక్టీస్ చేయాలి. ఆనందం, విశ్రాంతిని కలిగించే అభిరుచులు కార్యకలాపాలను పెంపొందించుకోవాలి.

సామాజిక సంబంధాలు..

మెరుగైన మానసిక ఆరోగ్యం, దీర్ఘాయువుతో బలమైన సాంఘిక సంబంధాలు స్వంతం అనే భావన ముడిపడి ఉంది. రెగ్యులర్ ఇంటరాక్షన్‌లు, యాక్టివిటీలు, సపోర్ట్ నెట్‌వర్క్‌ల ద్వారా స్నేహితులు, కుటుంబం, కమ్యూనిటీ సభ్యులతో కనెక్ట్ అయి ఉండాలి.

మద్యం వినియోగాన్ని పరిమితం

అధికంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కాలేయ వ్యాధి, హృదయ సంబంధ సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ఆల్కహాల్ తీసుకోవడం మితమైన స్థాయికి పరిమితం చేయాలి.

పొగాకు వాడకాన్ని నివారించండి

ప్రపంచవ్యాప్తంగా నివారించదగిన మరణాలకు ప్రధాన కారణాలలో ధూమపానం ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ రుగ్మతలతో సహా అనేక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. దీర్ఘాయువు, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ధూమపానం సెకండ్‌హ్యాండ్ పొగకు గురికాకుండా ఉండాలి.

రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్‌లు

రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు, స్క్రీనింగ్‌లు సంభావ్య ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడతాయి, ఇది సకాలంలో చికిత్స కోసం అనుమతిస్తుంది. రక్తపోటు తనిఖీలు, కొలెస్ట్రాల్ పరీక్షలు, మామోగ్రామ్‌లు, కొలొరెక్టల్ స్క్రీనింగ్‌ల వంటి స్క్రీనింగ్‌ల కోసం సిఫార్సు చేయబడిన మార్గదర్శకాలను అనుసరించాలి.

ఆరోగ్యకరమైన బరువు

ఊబకాయం అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ముఖ్యమైన ప్రమాదకారకం జీవితకాలాన్ని తగ్గిస్తుంది. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ప్రయత్నించాలి.

చంద్రబాబు ఎప్పటికీ అమావాస్య చంద్రుడే..

టీటీడీ ఛైర్మన్ భూమన



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎప్పటికీ అమావాస్య చంద్రుడేనని, అంతే తప్ప, ప్రజలకు కావాల్సిన పౌర్ణమి చంద్రుడు కాదని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. తిరుపతి 16 డివిజన్లో వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన ప్రసార మాధ్యమాల్లో, పత్రికల్లో నిండు పౌర్ణమి చంద్రుడై వెలిగిపోతున్నట్టు ప్రచారం చేసుకున్నంత మాత్రాన ప్రయోజనం లేదన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టుంది చంద్రబాబు పరిస్థితి అన్నారు. జనంలోకి వెళ్లి, గెలిస్తే ఏమి మంచి చేస్తాడో చెప్పలేని దుస్థితి చంద్రబాబుదన్నారు. తన మోసపు వాగ్దానాలను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చంద్రబాబుకు జ్ఞానోదయం అయినట్టుందన్నారు. ఈ భయంతోనే అధికారుల మీద, వ్యవస్థల మీద అభాండాలు వేసి, పబ్బం గడుపుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ప్రజలందరూ వైసీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, నీలం బాలాజీ, తాళ్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత తిరుపతి లక్ష్యం


ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టీడీపీ, బిజేపీ బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటి ప్రచారంకు తోడు వాకర్స్‌తో కలిసి నడుస్తూ వారి సాధక బాధకాలు విన్నారు. ఉదయం 5.30 గంటలకు మున్సిపల్ పార్క్‌లో నడక మొదలు పెట్టిన ఆరణి శ్రీనివాసులు వాకర్స్‌తో కలిసి చాలా సేపు నడిచారు. యువకులు, మధ్యవయస్కులు, విశ్రాంత ఉద్యోగులతో ముచ్చటించారు. వివిధ వర్గాల ప్రజలు ఆరణి శ్రీనివాసులు పట్ల ఎంతో ఆప్యాయత చూపించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాన్ని పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ పార్కులో వాకింగ్ ముగించుకుని సమీపంలోని టీ అంగడి వద్ద అందరితో కలిసి జనసేన ఎన్నికల గుర్తైనా గాజు గ్లాసుతో ఆరణి శ్రీనివాసులు టీ తాగారు. అనంతరం దివ్యారామంలో వాకర్స్‌తో కలిసి ఆరణి శ్రీనివాసులు నడిచారు. పేరుపేరునా పలకరిస్తూ తనను గెలిపించాలని వాకర్స్‌ను ఆయన కోరారు. ఉదయం ప్రతి ఒక్కరూ కనీసం అరగంట పాటు వ్యాయామము చేసి ఆరోగ్యాన్ని కాపడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కపిలతీర్థం రోడ్డులోని రామకృష్ణ మిషన్‌లో ధ్యానం చేస్తున్న వారితో కలిసి ఆరణి ధాన్యం చేశారు. వచ్చే ఎన్నికల్లో తిరుపతిని అరాచకాలకు నిలయంగా మార్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి కూటమి అభ్యర్థి అయిన తనను గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

మంచి మనసుతో ఆశీర్వదించండి

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వచ్చే నెల 13వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను మంచి మనసుతో ఆశీర్వదించాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 7,8,9వ వార్డుల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే శ్రీకాళహస్తిలో గోపాలన్న పాలన తెస్తామన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జి మిన్నల్ రవి, కాసరం రమేష్, సుబ్బయ్య, సుప్రజ, గురు దశరథన్, గోవిందు, కుమార్, శాంతి, ప్రకాష్, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

రేణిగుంట: సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరుతున్నారు. రేణిగుంట మండలం కరకంబాడీ పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన పలువురు ఆదివారం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. సుధీర్ రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ నుంచి బుజ్జి నాయుడు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో రవి, సుభాష్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మునస్వామి, నరసింహులు, మణి, పవన్, చందయ్య, వెంకటేష్, వెంకటకృష్ణ, బాలాజీ, లోకేష్, బత్తయ్య, అశోక్‌తో పాటు సుమారు 50మంది ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మండలంలోని ముత్తుకూరు గ్రామపంచాయతీలో ఆదివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు ఓటర్ల చైతన్య కార్యక్రమంలో భాగంగా ఉపాధి పథక సంచాలకులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని 18 సంవత్సరాలు నిండిన మహిళలు, పురుషులు ఏప్రిల్ 15వ తారీఖు లోపల ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ పథక సంచాలకులు డాక్టర్ బి.సుబ్రహ్మణ్యం, ఏపీఓ చిన్నరెడ్డెమ్మ, టిఏలు నాగార్జున, శ్రీనివాసులు రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


శ్రీవారిని దర్శించుకున్న జవహర్ రెడ్డి

ప్రజాశక్తి- తిరుమల: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలను ఈవో ఎవి.ధర్మారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి ఆలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి

ప్రతి ఇంటికీ లబ్ధి : పెద్దిరెడ్డి



ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం చౌడేపల్లి మండలంలోని 19 పంచాయతీ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి కోరారు. ప్రతి గ్రామంలో ఎంత అభివృద్ధి జరిగింది, ఎన్ని సంక్షేమ పథకాలు అందయో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన ఎన్నికల హామీలు అన్ని పూర్తి చేశారని, చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఒక్కటైన నెరవేర్చారాని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, నిరుద్యోగ భృతి అని చెప్పి అందరినీ మోసం చేశారన్నారు. చంద్రబాబు మానిఫెస్టోలో ప్రతి ఇంటికి కిలో బంగారం, బెంజ్ కార్ ఇస్తామని మభ్య పెడతారని ఎద్దేవా చేశారు. చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డప్ప రాష్ట్ర వైకాపా కార్యదర్శి జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమందకు ఎన్నికల కోడ్ వర్తించదా..?

- ఇంకా బేంచీలపై కనబడుతున్న చెవిరెడ్డి పేర్లు

- రోడ్డుపక్కనే ఉన్నా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: మండలంలోని ఎల్లమంద పంచాయతీలో తుడా నిధులతో ఏర్పాటు చేసిన బేంచీలపై ఎమ్మెల్యే చెవిరెడ్డి పేర్లు ఇంకా కనిపిస్తూనే ఉన్నాయి. కోడ్ అమల్లోకి వచ్చి దాదాపు 15రోజులు కావస్తున్నా ఇంకా ఆ బేంచీలపై పేర్లు మాత్రం దర్శనమిస్తున్నాయి. రోజూ గ్రామ సచివాలయంకి అధికారులు వెళ్లివచ్చే దారులో ఈ బేంచీలు దర్శనమిస్తున్నా.. ఆ పేరును కప్పెట్టాలని అధికారులు ఏమాత్రం చొరవ చూపడం లేదని ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. ఎల్లమందకు ఎన్నికల కోడ్ వర్తించదా అంటూ మండిపడుతున్నారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షాలకైతే ఒక న్యాయమా అంటూ ఈ సందర్భంగా ఆదివారం టీడీపీ నాయకులు అశోక్‌రెడ్డి ఆరోపించారు. ఇకనైనా అధికారులు స్పందించి బేంచీలపై పేర్లు మూసివేయాలని, కాదంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.



ఈతకు వెళ్లి అన్నదమ్ములు మృతి

ప్రజాశక్తి- సోమల : ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన సదుం మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సదుం మండలం చెరుకువారిపల్లికి చెందిన శరవణ, భాను పండ్ల వ్యాపారం చేసుకుంటూ సదుంలో కాపురం ఉన్నారు. ఆయన కుమారులు ఇద్దరు అభినాష్ (14) అశ్విన్ (13)లు వీరు సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభినాష్ 9వ తరగతి, అశ్విన్ 8వ తరగతి చదువుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం సదుం నడిగడ్డ మార్గమధ్యంలోని రఘుపతి నాయనచెరువులో ఈతకు వెళ్లారు. చెరువులో దిగి ఈత రాకపోవడంతో మునిగిపోయి చనిపోయారు. దగ్గర్లో ఉన్న పంట పొలాల్లో పనిచేసుకుంటున్న పలువురు గమనించి వారి మృతదేహాన్ని బయటకు తీశారు. విషయం తెలుసుకున్న ఎస్సై మారుతి, సీఐ కృష్ణారెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇద్దరు పిల్లలు చనిపోవడంతో తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు..



ఈతకు వెళ్లి మృతిచెందిన ఇద్దరు అన్నదమ్ములు

మామిడి, టెంకాయ చెట్లు నరికివేత

భూకబ్జాదారుపై కఠిన చర్యలు తీసుకోవాలి

రూ.3లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

బంగారుపాళ్యం మండలం 172 మొగిలి వెంకటగిరికి చెందిన సుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, లోకేశ్వర రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో ఉన్న 150 మామిడి చెట్లు, 40 కొబ్బరి చెట్లను అక్రమంగా దౌర్జన్యంగా నరికి వేసిన భూకబ్జాదారు మహేంద్రను వెంటనే అరెస్టు చేసి రైతులు నష్టపోయిన రూ.3 లక్షలు వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసుకుంటున్న భూమిపై కన్నెవేసిన భూకబ్జాదారులు ప్రధానవ్యక్తి మహేంద్ర అతని అనుచరులు 8 మందిపై చర్యలు తీసుకోవాలని పదేపదే రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడంతో ఈనష్టం జరిగిందని తెలిపారు. అధికారులతో అండతో అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీకి చెందిన వారు ఇష్టారాజ్యంగా కబ్జాలకు పాల్పడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో ఇసుకను తరలిస్తూ, ఎక్కడ కాళీ భూములు కనిపిస్తే అక్కడ ఆక్రమించుకుంటూ పేదలపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడంతో అధికారులపై రకరకాల అనుమానాలకు దారితీస్తుంది. రైతులు తోట రక్షణ కోసం చుట్టుపక్కల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నప్పటికీ వాటిని ముందుగా ధ్వంసం చేసి కాల్చి వేయడం జరిగిందన్నారు. ఇంత దౌర్జన్యం చేసిన వారిపై పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రైతులకు మద్దతుగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



భూ కబ్జాదారులు నరికి వేసిన మామిడి చెట్లు

బంగారుపాళ్యం: రైతుల పంటలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడంతో ఈ దారుణం జరిగిందని అధికారుల అండతో ఇష్టారాజ్యంగా కబ్జాలకు పాల్పడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తెలపాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని లేకుంటే రైతులకు మద్దతుగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

'ఆస్టర్'లో మెగా హెల్త్ క్యాంప్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని ఆస్టర్ నారాయణ హాస్పిటల్‌లో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల భాధ్యత వహించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కొత్త జబ్బులపై ప్రజలు అవగాహన కలిగి ఉండి, జాగ్రత్తలు పాటించాలన్నారు. మరో డైరెక్టర్ డాక్టర్ ఎస్‌వి.ప్రసాద్ మాట్లాడుతూ అందరు ఆరోగ్య పరిస్థితుల గురించి క్రమం తప్పకుండా తెలుసుకోవడం వలన తొందరగా వ్యాధి నుంచి కోలుకోవచ్చుని తెలిపారు. జనరల్ ఫిజిషన్ డాక్టర్ పిఎస్.నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడానికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్.సృజన మాట్లాడుతూ నిత్యవ్యాయామాల పైన శ్రద్ధ వహించడం వలన ఆరోగ్యమైన జీవితాన్ని గడపగలరని తెలిపారు. ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు సేవలు అందించడంలో ఆస్టర్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అత్యంత అధునాతమైన పరికరాలతో ప్రపంచ దేశాలలో మెరుగైన వైద్యసేవలను ఆస్టర్ అందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలువురు రోగులకు ఉచితంగా వైద్య సేవలు మందులు పంపిణీ చేశారు.



నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

ప్రజాశక్తి -సోమల:పుంగనూరు ఎమ్మెల్యే, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం సోమల మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించనున్నారని మంత్రి పర్యటన విజయవంతం చేయాలని జెడ్పిటిసి అమాస కుసుమ మోహన్ తెలిపారు. ఆదివారం జెడ్పిటిసి విలేకరులతో మాట్లాడుతూ మంత్రి వెంట రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పాల్గొంటారని ఎంపీ, ఎమ్మెల్యే పర్యటనను మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని జెడ్పిటిసి కోరారు. ఉదయం 6 గంటలకు 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ నుండి ప్రారంభమై అన్నెమ్మ గారి పల్లి, పేటూరు, పెద్దపురపల్లి , ఆవులపల్లి, నంజంపేట, పొదలకుంటపల్లి, ఎస్ నడింపల్లి, ఇరికిపెంట, సోమల, నెల్లి మంద, తమ్మి నాయుని పల్లి, కందూరు, కామిరెడ్డి వారి పల్లి, వల్లి గట్ల పంచాయతీలలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్, సర్పంచులు వెంకటరమణ, వనజమ్మ, భారతి, రెడ్డప్ప, బాష మసూద్, ఎంపీటీసీలు సర్వేశ్వరమ్మ, వేముల హరి, కళ్యాణి, నాయకులు రమణారెడ్డి ,మెకానిక్ బాషా పాల్గొన్నారు.

ఇఫ్తారు విందులో ఎమ్మెల్యే వెంకటేగౌడ్

ప్రజాశక్తి -గంగవరం: మండలంలోని ఎంబీఎస్ కళ్యాణ మండపంలో రంజాన్ పండుగ సందర్భంగా గంగవరం, పెద్దపంజాణి, పలమనేరు, బైరెడ్డిపల్లి, వికోట పంచాయతీలకు చెందిన ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అల్లా మంచి చేయాలని, భక్తి శ్రద్ధలతో ప్రతి ముస్లిం సోదరుడు నమాజు నిర్వహించి 40 రోజులు దీక్షలో ఉండి అల్లా దీవెనలు పొందాలని పిలుపు ని చ్చారు.

సర్పంచ్ ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ చంద్రమౌళి

బైరెడ్డివల్లి: ముస్లిం సోదరులకు సొంత ఖర్చులతో సర్పంచ్ శనివారం మండలంలోని ఎం కొత్తూరు, రామసముద్రంలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎం కొత్తూరు గ్రామంలోని పటేల్ ఇబ్రహీం, ముత్తువల్లి ప్యారు సాబ్, రామసముద్రం పటేల్ అమీర్ బాష, ముత్తు వల్లి, కాసిం సాబ్ కలిసి అక్కడికి చేరుకున్న స్థానిక సర్పంచ్ చంద్రమౌళి, ఎంపీటీసీ వినాయకకు కండువా కప్పి ముస్లిం సోదరులు స్వాగతం పలికారు. అనంతరం మసీదుల్లో ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు సర్పంచ్ చంద్రమౌళి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమౌళి అలియాస్ రాజారెడ్డి, ఎంపీటీసీ వినాయక, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: నగరంలోని మార్కెట్ చౌక్ బజారు వీధిలోని మసీదులో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో టిడిపి కూటమి అభ్యర్థి గురజాల జగన్మోహన్ పాల్గొని దువా (ప్రార్థన) చేసి, అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి టిడిపి పెద్దపీట వేస్తోందన్నారు. ఇమామ్, మౌజన్ లకు వేతనాలు ఇవ్వడంతో పాటు హజ్ యాత్రకు నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఎఎస్ మనోహర్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ టిడిపి నేతలు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీ, అత్తుబాయ్, నవాజ్, షరీఫ్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న గురజాల జగన్మోహన్

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి - పలమనేరు: పలమనేరు నియోజకవర్గం పలమనేరు పట్టణంలోని సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు యుగంధర్ మరియు కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు మానవ శరీరంలోని గుండె, ఊపిరితిత్తులు, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర ఆరోగ్యానికి సంబంధించిన వైద్య పరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు యుగంధర్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మహమూద్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం అని ఎస్ఆర్ పురం వైద్యాధికారి డాక్టర్ సందీప్ రాజ్ , డాక్టర్ గిరిబాబు అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అందరూ ఆనందంగా సంతోషంగా జీవితాన్ని ఆస్వాదిస్తే వారికి ఎటువంటి అనారోగ్యం సోకదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి గిరిబాబు సిహెచ్ఓ మునుస్వామి, సూపర్వైజర్ గంగాదేవి ల్యాబ్ టెక్నీషియన్ పద్మజ, ఫార్మసిస్ట్ జగదీష్, భారతి,ఎమ్ ఎల్ హెచ్ పీ కవిత పాల్గొన్నారు

కంటి చికిత్స శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాల్టీ ఆర్టీసీ బస్టాండ్ పక్కనే వున్న రిక్రియేషన్ క్లబ్‌లో చెన్నె శంకర్ నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ చికిత్సా శిబిరానికి దాదాపు 55 మంది హాజరయ్యారు. ఇందులో కంటి శస్త్ర చికిత్స కోసం 38 మంది ఎంపికయ్యారు. వారికి చెన్నె శంకర నేత్రాలయ హాస్పిటల్‌లో బుధవారం కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు. వారికి ఉచిత ప్రయాణం , బోజనం, వసతి, మందులు అందిస్తారు. ఆదివారం మధ్యాహ్న భోజనం, తాగునీరు, పలమనేరు రిక్రియేషన్ క్లబ్ వారిచే శస్త్ర చికిత్స లకు ఎంపికైన వారికి, వారి సహాయకులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు డాక్టరు వినోద్, ఆప్తాల మాజిస్ట్ మురళి కృష్ణ, క్లబ్ యాజమాన్యం, సభ్యులు పాల్గొన్నారు.

సంఘ సేవ చేపట్టాలి: ఎంఇవో

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: సంఘ సేవ చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు ఆదివారం నలగంపల్లి వద్ద నందిని ప్లాజాలో ఫిబ్రవరిలో అమెరికా యూనివర్సిటీ అందించిన డాక్టరేట్ శేషాద్రికి అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సంఘ సేవ చేపట్టడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆ సేవలను గుర్తించి అమెరికా యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారని తెలిపారు. అనంతరం ఆయనకు దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు సుమతి రమేష్ జగదీష్ రామచంద్ర పలువురు సంఘ సేవకులు పాల్గొన్నారు.

తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శికి పరామర్శ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : టిడిపి సీనియర్ నాయకుడు, జిల్లా తెలుగు యువత కార్యనిర్వా హక కార్యదర్శి కటికపల్లి శేఖర్‌ను చిత్తూరు టిడిపి ఎంపి అభ్యర్థి దగ్గుమల్లా ప్రసాదరావు తరపున అడ్వకేట్ కంచర్ల సతీష్ పరామర్శించారు. ఇటీవల టిడిపి సీనియర్ నాయకుడు జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కటికపల్లి శేఖర్ 4 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఇతను వేలూరు సీఎంసీ స్పెషల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న చిత్తూరు టిడిపి ఎంపి అభ్యర్థి దగ్గుమల్లా ప్రసాదరావు తరపున అడ్వకేట్ కంచర్ల సతీష్ పరామర్శించి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు రాజశేఖర్, రాజు , మండల నాయకులు జీవన్ రెడ్డి ,బూత్ కన్వీనర్ ధనంజేయ నాయుడు అనే రావు,మధు,గల్లా, తదితర నాయకులు పరామర్శించారు.లిప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన వైద్యులు పాల్గొన్నారు.

శ్రీనాథ్ రెడ్డికి వైసిపి నాయకుల నివాళి



ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డి పల్లి మండలం చప్పిడి పల్లి పంచాయతీ మోట్లపల్లి గ్రామం కి చెందిన సుధాకర్ రెడ్డి కుమారుడు శ్రీనాథ్ రెడ్డి శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం వితమే. విషయం తెలుసుకున్న మండల వైసిపి యువ నాయకులు రెడ్డి వీనస్, శైలేష్ చక్రవర్తి. స్థానిక సర్పంచ్ విజయ ప్రకాష్, వైస్ ఎంపీపీ రూపా జయకుమార్ ఆదివారం మాట్లపల్లి గ్రామానికి చేరుకొని శ్రీనాథ్ రెడ్డి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి -గంగవరం: ఉగాదిని పురస్కరించుకుని గంగవరం మండలం సాయి నగర్ కళామందిర్‌లో ఆదివారం నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న 60 మంది విద్యార్థులకు కళామందిర్ అధ్యక్ష కార్యదర్శులు తులసినాథం నాయుడు, పుష్పలత బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి గొప్ప తనాన్ని నేటి తరానికి తెలిపే విధంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, తెలుగువారి పండుగలు ప్రకృతికి అనుసంధానంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు హోసూరుకు చెందిన ఎ వసంత కుమార్ రచించిన కథ మరిచిన మనిషి, తల్లి వేరు అన్న పుస్తకాలను ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. పత్తిపాటి రమేష్ నాయుడుకు గీతాంజ లి స్మారక సాహిత్య పురస్కారాన్ని అందించారు. జాతీయ ఉగాది పురస్కారాలను భాస్కర్, అగరం వసంత, మునిరాజు , తిరుపతి జనార్దన్ రావు, రాంబాబు, లక్ష్మీకాంతమ్మ, రామచంద్ర, రాఘవేంద్ర, సుధాకర్, ఉమాదేవి, సాయి జ్యోతి, చిరంజీవి, పలమనేరు బాలాజీ, బాలసుందరరావుకి అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రచయితలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు అందుకున్న రచయితలు



వ్యాస రచన పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్న విద్యార్థులు

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డిఎస్‌పి

ప్రజాశక్తి -గంగవరం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని వారిపై కేసులు పెట్టేందుకు పోలీసులు సిద్ధమని హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో మండల రౌడీ షీటర్లతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి వారిని హెచ్చరించారు. గతంలో వీరిపై అనేక సార్లు రౌడీ షీటర్ల పేరుతో కేసులు నమోదయ్యాయని ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరిని హెచ్చరిస్తున్నామన్నారు. ముఖ్యంగా పోలింగ్ బూత్‌ల వద్ద గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా తప్పని సరిగా వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌తో పాటు జైలుకు తరలించే పరిస్థితి రానివ్వకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ చిన్న గోవిందు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డిఎస్‌పి మల్లేశ్వర్ రెడ్డి

సివికుమార్‌ను కలిసిన పెద్దిరెడ్డి

ప్రజాశక్తి -గంగవరం: గంగవరం సాయి గార్డెన్‌లో ఉన్న వైసిపి సీనియర్ నాయకులు సివి కుమార్ ఇంటికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం వెళ్లారు. ఆయనను కలిసి గతంలో లాగా పార్టీకి మీ సహాయ సహకారాలు అందించి ఎమ్మెల్యే విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ సివి కుమార్ వైసిపి ఆవిర్భావం నుండి పార్టీకి అత్యధిక సేవలు అందించి తమ సత్తాను చాటుకున్నాడన్నారు. ఎన్నికలు అయిన తర్వాత పలు కారణాలతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంతో మంత్రి పెద్దిరెడ్డి సివి కుమార్ ను కలిసి వైసిపికి తమ సహకారాన్ని అందించి గతం లో లాగా శాసనస భ్యులను గెలిపించాలని కోరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ వైసిపి కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొ న్నారని తెలిపారు.

చిన్నారికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: తండ్రి అకాల మృతితో తల్లి దూరం కావడంతో ఆరేళ్ల చిన్నారి జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఆ బిడ్డ జీవితానికి భరోసా ఇవ్వడంతో పాటు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి చిత్తూరు పార్లమెంట్ టిడిపి కూటమి అభ్యర్థి దగ్గు మళ్ల ప్రసాద్‌రావు తన ఉదారతను చాటుకున్నారు. పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గంలోని బంగారుపాళ్యం మండలం టేకు ముందు గ్రామానికి చెందిన చంద్రమోహన్ ను తన భార్య వదిలి వెళ్లిపోవడంతో తన కుమార్తె అయినా ఆరేళ్ల చిన్నారి తులసి జీవితం ప్రశ్నార్థకంగా మారి మానసిక వేదనతో పక్షపాతానికి లోనయ్యాడు. దీంతో చంద్రమోహన్ వైద్యం కోసం తమ శక్తికి మించి లక్షలాది రూపాయలు తల్లి తమ్ముడు ఖర్చు చేశారు. అయినా ప్రయోజనం లేకపోవడంతో ఏడాది క్రితం చంద్రమోహన్ మరణించాడు. దీంతో ఆ చిన్నారి తల్లిదండ్రులను కోల్పోయింది. ఈ పరిస్థి తుల్లో ఆ కుటుంబ జీవ నం ప్రశ్నార్థ కంగా మారిం ది. ఈ పరిస్థితుల్లో చిత్తూరు పార్లమెంట్ టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి అయిన దగ్గు మళ్ల ప్రసాద్ రావును ఆ కుటుంబం ఆశ్రయించింది. వీరి పరిస్థితిని విన్న ప్రసాద్ రావు చలించిపోయి, ఆ చిన్నారి భవిష్యత్తుకు తాను అండగా ఉంటానని భరోసా ఇవ్వడంతో పాటు మరో 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.



చిన్నారికి ఆర్థిసాయం అందిస్తున్న దగ్గు మళ్ల ప్రసాదరావు

లారీ టైర్లలో మంటలు

- అదుపు చేసిన అగ్ని మాపక సిబ్బంది

ప్రజాశక్తి -పుంగనూరు: అతి వేగంగా జాతీయ రహదారిపై వెళుతున్న లారీ టైర్లలో మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసిన సంఘటన పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో పూజ గాని పల్లి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. దీన్ని గమనించిన డ్రైవర్ వెంటనే అగ్ని మాపక కార్యాలయానికి సమాచారం అందించారు. వెంటనే ఆ శాఖ అధికారి సుబ్బరాజు సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకున్నారు. ఏపీ 39యు డి 5824, సిమెంట్ లారీ ఎర్రగుంట్ల నుండి చిత్తూరు జిల్లా వికోటకు వెళుతోంది. మండలం పూజికానిపల్లి దగ్గర హైవే రోడ్ లో వాహనం వెనక భాగంలో టైర్ల వద్ద మంటలు వ్యాపించాయి. వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని వెళ్లి సెల్ఫ్ ట్యాంక్ నీటితో మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదానికి కారణం వేడి పుట్టి వెనకాల టైర్ల దగ్గర ప్రమాదం జరిగిందని తెలిపారు. సకాలంలో స్పందించడం వల్ల వాహనాన్ని పూర్తిగా కాపాడామని తెలిపారు. అగ్ని ప్రమాదంలో సుమారు 20వేలు రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించిందని అధికారులు అంచనా వేశారు.



మంటలను అదుపు చేస్తున్న అగ్ని మాపక సిబ్బంది

ఈద్గా మైదానం పరిశీలన

ప్రజాశక్తి-రేణిగుంట:

రంజాన్ పండుగ నేపథ్యంలో ఈద్గా మైదానాన్ని ముస్లిం మైనార్టీ నాయకులు పరిశీలించారు. ఈద్గా మైదానంలో ఉన్న చిన్నపాటి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు. ప్రార్థనల కోసం ఈద్గా వద్ద కావలసిన వసతులు గురించి చర్చించారు. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండడంతో షామియానా ఏర్పాటు, చలివేంద్రం నిర్వ హణ, మజ్జిగ పంపిణీ తదితర వసతులు ఏర్పా ట్లుపై చర్చించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రసూల్, రేణిగుంట ఉపసర్పంచ్ ఇర్ఫాన్, వైసీపీ ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు షబీర్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఇరానీ ఖాదర్, మహబూబ్ బాషా, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ: సీఐ

- చంద్రగిరిలో పోలీస్ కవాతు

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి):

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పని చేస్తామని చంద్రగిరి సీఐ రామయ్య అన్నారు. ఆదివారం చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర బలగాలతో చంద్రగిరి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. చంద్రగిరి సీఐ రామయ్య, తహశీల్దార్ మారుతీ ఆధ్వర్యంలో తొండవాడ, వెంకటపేట గ్రామాలు చంద్రగిరి టౌన్‌లో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులను చేస్తూ ఆదివారం కవాతు నిర్వహించారు.



కవాతు చేస్తున్న పోలీస్ బలగాలు

ఐటి ఉద్యోగులకు పునాదులు వేసింది టీడీపీనే: పులివర్తి

ప్రజాశక్తి-రామచంద్రపురం:

చంద్రగిరి నుంచి పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆదివారం బెంగుళూరులో నిర్వహించిన “మీట్ అండ్ గ్రీట్” కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి ప్రవాసాంధ్రులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐటీ సంస్థల్లో ఎందరో ఉద్యోగాలు చేస్తున్నారంటే కారణం ఆనాడు ఐటి రంగానికి ఆయన వేసిన పునాదులే కారణమన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లోకనాథం నాయుడు, ఆదికేశవుల నాయుడు, మోహన్, రుక్మంద నాయుడు, దాము, శ్రీహరి నాయుడు, గురు, బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పులివర్తి నాని

సహ చట్టం పరిరక్షణకు కృషి చేస్తా: ఈశ్వర్ రాజు

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: సమాచార హక్కు చట్టం పరిరక్షణ కోసం కృషి చేస్తాను అని సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ సమాచార హక్కు చట్ట ప్రజారక్షణ బేరి జిల్లా అధ్యక్షుడు ఈశ్వర రాజు అన్నారు. కమిటీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఏర్పేడు మండలం రాజుల కండ్రిక కు చెందిన ఈశ్వర రాజును నియమిస్తూ జాతీయ అధ్యక్షులు కంచర్ల సురేష్ ఆదేశాలు జారీ చేశారు. సమాచార హక్కు చట్ట ప్రజారక్షణ బేరి అధ్యక్షులుగా ఆయన 2024 డిసెంబర్ 31 వరకు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషిచేసిన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2005 సహచట్టంపై ప్రజలకు అవగాహన కలిగించి చట్ట పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఈశ్వర్ రాజు తెలిపారు.

క్రైం న్యూస్

సారాయి స్వాధీనం-ఇద్దరి అరెస్ట్

పజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని వీర్ణమల గ్రామం వద్ద ఆదివారం సారా కలిగి ఉన్న అదే గ్రామానికి చెందిన సురేష్ నాయక్ , ముగేనాయక్‌ను అరెస్టు చేసినట్లు ఎస్పై శివకుమార్ తెలిపారు. వారి నుండి సుమారు 6 వేల రూపాయల విలువ చేసే పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపామని చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామన్నారు.

టిడిపి నాయకుల ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న టిడిపి కూటమి అభ్యర్థి థామస్

ప్రజాశక్తి- వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజక వర్గం కార్వేటి నగరం మండలం పాదిరికుప్పం గ్రామ పంచాయతీ పరిధిలో ‘బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ’ కార్యక్రమాన్ని టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ థామస్ ఆదివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసే న ఇన్‌ఛార్జి డాక్టర్ యుగంధర్ పొన్న, జనసేన నాయకులు, టిడిపి, బిజెపి నాయ కులు పాల్గొన్నారు. డాక్టర్ థామస్‌కు స్థానికులు క్రేన్ ద్వారా భారీ గజమాలతో స్వాగతం పలికారు. గజమాల వేసే సమయంలో యువకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి పంచాయతీలో జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి పథకాల పై చిన్న మిట్టపల్లి, పెద్దమెట్టపల్లి, అసలాపురం, గ్రామాల్లో ఆదివారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వెంకటపతిరెడ్డి ,దామోదర్ రెడ్డి ,అఖిల్ ,జమున పాల్గొన్నారు

సోమల: పుంగనూరు నియోజకవర్గ శాసనసభ టిడిపి కూటమి అభ్యర్థి చల్లా రామ చంద్రారెడ్డి మండలంలో ఆదివారం మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలో ఆయన ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. కమ్మపలిలో ఆయన మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికలలో తన విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరి ప్రసాద్ నాయుడు, మాజీ ఎంపీటీసీ రమేష్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకుప్పం: నిరు పేదలు అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రామకుప్పం లో టిడిపి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి తీసుకెళ్లారని 30 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లిందన్నారు. పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ఎక్కడా అభివృద్ధి జాడ లేదన్నారు. గ్రామాలు అభివృద్ధి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీని ఆదరించాలని కోరారు. అనంతరం మైనార్టీ యువ నేత రియాజ్ (అప్పు) టిడిపిలో చేరారు. వారికి టీడీపీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీతాపతి, సలాం సాబ్, రామకృష్ణప్ప, టీవీ రవి, నందా రెడ్డి, నియాజ్, సుబ్రి, నరసింహులు,సతీష్, అవినాష్, ఆదిల్, మంజు, బాబు , పద్మమ్మ పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి కావాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని చిత్తూరు పార్లమెంట్ టిడిపి కూటమి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఆదివారం చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం లోని ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ లో పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తాము అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. పూతలపట్టు అసెంబ్లీ అభ్యర్థి మురళీమోహన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: టిడిపి కూటమి అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఎంపీ అభ్యర్థి ప్రసాదరావు విజయం కోసం టిడిపి 32 వ డివిజన్ సీనియర్ నాయకురాలు హైమావతి వార్డులో ఆదివారం ప్రచారం చేశారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వార్డులో తిరుగుతూ టిడిపి అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరుకు తాము అధికారంలోకొస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆమె వెంట 32 వ డివిజన్ టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సిఆర్‌పి మృతి

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: అనారోగ్యంతో సిఆర్‌పి మృతి చెందిన సంఘటన బంగారు పాళ్యెం మండలంలోని తిమోతి పల్లెలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గత రెండు రోజులుగా ఎండవేడికి అనారోగ్యం పాలయ్యారని తర్వాత చికిత్స తీసుకుంటుండగా శనివారం రాత్రి పక్షవాతం సోకినట్టు గుర్తించారు. వెంటనే చికిత్సలు చేపడుతుండగా మృతి చెందారని పేర్కొన్నారు. మృత దేహాన్ని మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు, రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు సందర్శించి నివాళులర్పించారు.

మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామమూర్తికి నివాళి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, బలిజ సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పాల రామమూర్తి(81) భౌతిక దేహానికి టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఆదివారం నివాళులు అర్పించారు. రామమూర్తి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



మాజీ కౌన్సిలర్ రామమూర్తికి నివాళులర్పిస్తున్న గురజాల జగన్మోహన్

బీసీల ఐక్యతతోనే టిడిపి విజయం: ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి - రామకుప్పం: బీసీల ఐక్యతతోనే టిడిపి ఘన విజయం సాధ్యమ వుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర నేత సురేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని ఆనిగానూ రులో బిసి జయహో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు బీసీలకు అత్యున్నత స్థానం కల్పించి చట్టసభల్లో రాణించారన్నారు. అదే మార్గంలో చంద్రబాబు బీసీలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు రాజకీయంగా అభివృద్ధి చేశారన్నారు. అట్టడుగు వర్గాలకు, విరివిగా చేతి వృత్తుల వారికి పనిముట్లు, బ్యాంకు రుణాలు, కోళ్ళు, గొర్రెలు ఆవులు, కుట్టుమిషన్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. భవిష్యత్తులో కూడా 50 సంవత్సరాల నిండిన వారికి పింఛన్లు, బిసి కార్పొరేషన్ ద్వారా చేయూత అందిస్తారన్నారు. ఈ సదస్సులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మునస్వామి, రామ్మూర్తి, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణా నాయక్, పత్రా నారాయణ ,జయశంకర్, గంట్లప్పగౌడు, సుబ్రి, మనోహర్, వెంకటరమణ, నాగభూషణం, విశ్వనాథ్, జేఈ పాల్గొన్నారు.